

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 10 ఫిబ్రవరి 2025 పేజీలు 10

# గృహజ్యోతి పక్కదారి..!

- ఇంట్లో వినియోగించే గ్యాస్ బండలు అక్రమ వాడకం
- హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చిరువ్యాపారుల్లో వినియోగం
- డబ్బులకు ఆశపడి అప్పజెప్పుతున్న లబ్ధిదారులు
- ఇష్టానుసారంగా వాడుతున్న వ్యాపారులు
- వ్యాపారానికి వాణిజ్య సిలిండర్లే ఉపయోగించాలని నిబంధనలు





హయత్ నగర్, మేజర్ న్యూస్ః ప్రభుత్వ ఆశయం పక్కదారి పడుతోంది. గృహజ్యోతి పథకం కింద సబ్సిడీతో అందజేసే గ్యాస్ బండలను హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చిరువ్యాపారులు రోడ్లపైనే వినియోగిస్తున్నారు. గృహజ్యోతి లబ్ధిదారులు డబ్బులకు ఆశపడి ఎక్కువకు విక్రయిం చుకుంటున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. దీంతో వ్యాపారులు గృహజ్యోతిలో వచ్చే ఇంటి గ్యాస్ సిలిండర్లనే విచ్చల విడిగా వాడుతున్నారు. వ్యాపారానికి మిగతా 2లో

### అనుమతి లేకుండా కార్యాలయాన్ని విడిచివెళ్ళిన

# వారిమీద క్రమ శిక్షణ చర్యలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్ల స్త్రీ,శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది శుక్రవారం కార్యాలయం విధులకు హాజరై,అనుమతి లేకుండా కార్యాలయం విడిచి వెళ్ళిపోయిన సిబ్బందిపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సి.సి.ఏ.రూల్స్ ప్రకారం తగిన చర్యలు తీసుకున్నారు. శుక్రవారం రోజున జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ కార్యాలయంలో 14 మంది ఉద్యోగులు అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతక ంపెట్టి,అనుమతి లేకుండా కార్యాలయ ంను విడిచివెట్టి వెళ్ళినందుకు కార్యాల యం రెగ్యూలర్ సిబ్బంది అయిన సూపరింటెండెంట్ మహ్మద్ నుస్రత్ అలీ, సీనియర్ అసిస్టెంట్ పర్వేజ్ వసీమ్,జూనియర్ అసిస్టెంట్ కె. కవిత,డేటా ఎంట్రీ ఆపరేటర్ జి. కవిత,కార్యాలయం సబార్డినేట్‌ఎం. అరవింద్‌రావు,ఈ.వో. గ్రేడ్-1 ఎస్.ఏ.శైలజా, సీనియర్ అసిస్టెంట్ ముఖీమ్ ఖురేషి, జూనియర్ అసిస్టెంట్ వై. సాయికృప, డిస్ట్రిక్టు కో-ఆర్డినేటర్ బి. భరత్, డిస్ట్రిక్టు మిషన్ కో-ఆర్డినేటర్ కె. లక్ష్మి తేజస్వీని,జండర్ స్పెషలిస్ట్-2 డి. దీపకి, అక్కౌంట్స్ అసిస్టెంట్ కె. కీర్తి, డేటా ఎంట్రీ ఆపరేటర్ కె. సరితలకు సంబంధించి, ఆ రోజుకు సంబంధించిన వేతనం నిలుపుదలతోపాటు వారి సర్వీస్‌ను కౌంట్ చేయవద్దని ఎఫ్.ఆర్. 18 ప్రకారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తగిన ఉత్తర్వులు జారీ చేశారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో

# రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే నివేదిక సమగ్ర సమీక్ష , స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించడమే లక్ష్యంగా ఈరోజు లకిడికాపూల్ లోని హోటల్ అశోకాలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన బీసీ మేధావుల చర్చా వేదిక జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృాఎష్ణయ్య, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృాఎష్ణమోహన్ , బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవిలు, మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీసీ చైర్మన్ తాండూరు శ్రీనివాస్ అఖిలపక్ష ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాదులు, డాక్టర్స్, వివిధ పార్టీల ప్రతినిధులు, వివిధ కులసంఘాల, ప్రజా సంఘాల నాయకులు, యువజన, విద్యార్థి నాయకులు హాజరయ్యారు.ఆర్. కృాఎష్ణయ్య మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినట్లయితే పంచాయతీ సభ్యులుగా, సర్పంచ్లుగా, ఎంపీటీసీలుగా, ఎంపీపీలుగా, జడ్పీటీసీలుగా, జడ్పీ చైర్మన్లుగా వారు ఎన్నికయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. అందుకే ఈ విషయంపై తక్షణమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు సిఫారసు మేరకు డెడికేషన్ కమిషన్ రిపోర్టుతో సహా అసెంబ్లీలో చట్టం చేస్తే రాబోయే కాలంలో ప్రభుత్వానికి ఏ విధమైనటువంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని అన్నారు. దేశంలో జరిగే జనగణనలో బీసీ కుల గణన చేర్చాలని, బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తూనే రాజకీయ అధికారమే లక్ష్యంగా ఉద్యమాన్ని మరింత ఉదృాఎతం చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కుల గణన సర్వే ఫలితాల్లో మిగతా 2లో

### ఎమ్మార్వో అండ..

# రెచ్చిపోతున్న కబ్జాదారులు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎమ్మార్వో అండతో కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల దందా కొనసాగుతోంది. ఎక్కడ ఖాళీ జాగా కనిపిస్తే అక్కడ అక్రమార్కులు వాలిపోతున్నారు. ఫిర్యాదులు వస్తేనే గానీ అధికార యం త్రాంగం పట్టించుకోకపోవడంతో రూ.కోట్ల విలువైన స్థలాలు పరాధీనమైపో తున్నాయి. కాగా సర్వేనెంబర్ 233/21 నిజాంపేట్ ప్రభుత్వ భూమికి రెవెన్యూ ఎన్‌ఓసి, స్కెచ్ ప్లాన్ లేకుండా వెయ్యి గజాల స్థలం కబ్జా చేసుకుని నిబంధనలకు విరుద్ధంగా అనుమ తులు లేకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టారని ఆకుల సతీష్ ఆరోపించారు. దీనిపై అడిషనల్ కలెక్టర్ ఆర్డిఓ స్పందించి ఆర్.ఐ పంపించిన మిగతా 2లో

# ఎమ్మార్వో అండ.. రెచ్చిపోతున్న కబ్జాదారులు

**మొదటి పేజి తరువాయి :** అనుమతి పత్రాలు చూపించండి ఎమ్మార్వో చెప్తేనే పని ఆవుతామని కబ్జాదారులు చెప్తున్నారని తెలిపారు. డాక్యుమెంట్లు ఎమ్మార్వోకి ఇచ్చామని కబ్జాదారులు దబాయిస్తున్నారు. కారణం ఎమ్మార్వో ఫోన్లో అందుబాటులోకి రాకుండా పోవడమేనని, పైగా ఎమ్మార్వో అండ చూసుకొని కబ్జాదారులు రెచ్చిపోతున్నారని తెలిపారు. పట్టపగలే ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుంటుంటే కాపాడాల్సిన ఎమ్మార్వో అందుబాటులోకి రాకుండా ఫోన్ ఎత్తకుండా వారికీ సహకరిస్తున్నారన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో ఇదేనా ప్రభుత్వ భూములను కాపాడడం. కబ్జాదారులకు సహకరిస్తున్న ఎమ్మార్వో ను వదిలే ప్రసక్తే లేదని వారు తెలిపారు.



# గృహజ్యోతి పక్కదారి..!

**మొదటి పేజి తరువాయి :**

వాణిజ్య సిలిండర్లనే వాడాలన్న నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. సివిల్ సప్లయిస్ అధికారుల తనిఖీలు కరువవ్వడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన వందలాది హొటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఇతర వ్యాపార కేంద్రాల్లో ఇండ్లల్లో వినియోగించే గ్యాస్ బండలనే వాడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా సిలిండర్లు పేలి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకముందే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద తక్కువ ధరకే ఇంటి వినియోగానికి అందజేస్తున్న గ్యాస్ సిలిండర్లను సక్రమంగా వినియోగించేలా చూడాలని కోరుతున్నారు. హొటళ్లు, టిఫిన్ సెంటర్లలో.. నగర శివారు ప్రాంతాలైన హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన స్టార్ హొటళ్ల నుంచి కిందిస్థాయి టిఫిన్, ఇతర వ్యాపారాలకు ఇంటిలో వినియోగించే గృహజ్యోతి పథకం కింద అందజేస్తున్న సిలిండర్లనే వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి వ్యాపార కేంద్రాలు కమర్షియల్ సిలిండర్లనే ఉపయోగించాలనే నింబంధనలు ఉన్నాయి. వీటి బరువు సుమారు 19 కిలోలు ఉంటుండగా, ఇండ్లలో వాడే సిలిండర్ల బరువు 14.2 కిలోలు ఉంటుంది. కమర్షియల్ సిలిండర్లు బ్లూ కలర్‌లో ఉండగా, డొమెస్టిక్ సిలిండర్లు రెడ్ కలర్‌లో ఉంటాయి. ఇలా విభజించిన సిలిండర్లు వాటి వాటి రంగాలను వినియోగించాల్సి ఉంటుంది. కానీ, నిబంధనలు తుంగలోతొక్కి అక్రమంగా వినియోగిస్తే సిలిండర్లు పేలే ప్రమాదాలు లేకపోలేదు. ఫలితంగా ప్రాణ, ఆస్తి నష్టం సంబవించే ముప్పు కూడా ఉన్నది. ఒక సిలిండర్ వాడే స్థానంలో మరొకటి ఉపయోగిస్తే అత్యంత ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నా కొందరు మాత్రం అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. **గృహజ్యోతి సిలిండర్లు విక్రయం..!** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధిదారులకు డొమెస్టిక్ సిలిండర్లను సబ్సిడీపై అందజేస్తుంది. కానీ, ఈ పథకం పక్కదారి పడుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా డబ్బులకు ఆశపడి హొటళ్లు, టిఫిన్, ఇరత వ్యాపార కేంద్రాల వారికి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం డొమెస్టిక్ సిలిండర్ ధర సుమారు రూ.875 ఉండగా, ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద రూ.500 సబ్సిడీ అందజేస్తుంన్నది. అదే కమర్షియల్ సిలిండర్ అయితే సుమారు రూ.2,000 వరకు ఉండడంతో వ్యాపారులు డొమెస్టిక్ సిలిండర్లను గృహజ్యోతి పథకం లబ్ధిదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి వ్యాపారానికి వినియోగిస్తున్నారు. లబ్ధిదారులు సైతం డబ్బులకు ఆశపడి వ్యాపారులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం ఏడాదికి ఆరు సిలిండర్లు అందజేస్తుండడంతో సబ్సిడీ కింద వచ్చే డబ్బులతోపాటు వ్యాపారుల నుంచి కూడా డబ్బులు రావడంతో కొంతమంది లబ్ధిదారులు గృహజ్యోతి పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే చెప్పాలి.

**పట్టించుకోని అధికారులు..** సిటీ శివారు ప్రాంతమైన ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన వందలాది హొటళ్లు, టిఫిన్, ఫాస్ట్‌ఫుడ్, బిర్యానీ సెంటర్లు వెలిశాయి. వీటిలో ఎక్కువ శాతం డొమెస్టిక్ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా బహిరంగంగానే జరుగుతున్నాయి సివిల్ సప్లై అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కనీసం తనిఖీలు కూడా చేయడం లేదు. మామూళ్ల మత్తులో ఉండడంతోనే ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గృహజ్యోతి పథకం పక్కదారి పట్టకుండా చూడాలని, అక్రమ వినియోగాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి 124వ వార్షికోత్సవ జాతర ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వార్షికోత్సవ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అయన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లీడర్ నరసింహారెడ్డి, మేకల వెంకటేష్, కొలన్ లక్ష్మారెడ్డి, శ్రీశైలం యాదవ్, రాజమోహన్ రెడ్డి, సత్తిరెడ్డి, వెంకట్ రెడ్డి, కిషోర్ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : అభివృావృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా ఎల్లవేళలా కృాఎషి చేస్తున్నామని, అందుకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో, పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో
## రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

**మొదటి పేజి తరువాయి :** తీవ్రమైన గందరగోళం నెలకొందని బీసీ జనాభా తగ్గించి చూపడంపై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. సమావేశానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52% గా ఉన్నట్లు పేర్కొనగా, ప్రస్తుత కుల గణనలో బీసీల జనాభా 46.25% గా చూపించడం ఏంటని? ఓసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లింల జనాభా పెరుగుతుంటే బీసీ జనాభా శాతం మాత్రం తగ్గినట్టు చూపించడం ఏంటని ప్రశ్నించారు. గతంలో ఓసీల జనాభా 10% లోపే అని చెబుతుండగా, రిజర్వేషన్స్ కాపాడుకోనెందుకు ఇప్పుడు 15.79% గా చూపించారని పది శాతం కంటే తక్కువ ఉన్న ఓసీలు 15% కు పెరిగితే, బీసీల జనాభా శాతం మాత్రం పెరగకుండా ఎలా ఉంటుందని అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీల సంఖ్యను తక్కువగా చూపించి, వారి రాజకీయ హక్కులను, విద్యా ఉద్యోగ రిజర్వేషన్లను దెబ్బతీసేందుకు ప్రభుత్వ కుట్ర పన్నుతుందన్నారు. ఈ సర్వే ఫలితాలను తక్షణమే సమీక్షించి, పూర్తి పారదర్శకతతో నిజమైన గణాంకాలను వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్త బీసీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేకల రాములు ,లాల్ కృాఎష్ణా నీలంవెంకటేష్ నందగోపాల్ , వేముల రామకృాఎష్ణ , ,అనంతయ్య, రాజేందర్ , మట్ట జయంతి గౌడ్ , రమాదేవి,రఘుపతి , సతీ ష్ మల్లేశం పటేల్, పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## 'ఇండియా కథలు అమెరికావ వెతలు' పుస్తకావిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ,దక్కన్‌సాహిత్యసభ సంయుక్త ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణసభ రవీంద్రభారతిలో జరిగింది. డా.బండ సరోజన రచించిన 'ఇండియా కథలు-అమెరికా వెతలు'పుస్తకావిష్కరణ సభ.జరిగింది.డా.వెల్దండ శ్రీధర్, బోయిహైమవతి భీమన్న,ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, అపర్ణకడారి, డా.మామిడి హరిక్రిష్ణ, డా.నామోజు బాలాచారి, బండ శివప్రసాద్, డా.బొడ్డు ప్రభాకర్, డా.కొండపల్లి నీహారిణి, డా,నన్నపురాజు విజయశ్రీ అతిథులుగా పాల్గొన్నారు. ఆచార్యకసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి సామాజిక చైతన్యానికి దోహపడే సాహిత్యాన్ని డా.సరోజన రచించారని పేర్కొన్నారు. 15సంవత్సరాల తన అమెరికా అనుభవాలను రచయిత్రి 25 వ్యాసాలుగా అందివ్వడం అభినందనీయమన్నారు.భారతీయ ప్రాచీన సాంస్కృతిక వైభవాన్ని రచయిత్రి ఈ పుస్తకంలో వివరించారని తెలిపారు.

### మాల, మాదిగ ప్రజా ప్రతినిదులకు క్రిమిలేయర్ అమలు చేయాలి
### 14న రాష్ట్ర బంద్‌కు మద్దతు. పబ్బతి శ్రీకృష్ణ.

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : మాల, మాదిగ, ఎస్సి ప్రజా ప్రతినిధులకు క్రిమిలేయర్ అమలు చేస్తూ, మాల, మాదిగ సామాజిక వర్గాలను, ఓ సి జాబితాలో చేర్చాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృాఎష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బిజెపి సుప్రీంకోర్టు ద్వారా తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణను, సిఎం రేవంత్ రెడ్డి అమలు చేయడాన్ని మాల మహానాడు జాతీయ కమిటీ వ్యతిరేకిస్తూ ఈనెల 14న తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలువు ఇస్తున్నామని పబ్బతి వెల్లడించారు. అసెంబ్లీలో క్రిమిలేయర్ విధానాన్ని వ్యతిరేకించిన మాల, మాదిగ ప్రజా ప్రతినిధులకు, క్రిమిలేయర్ వర్తింపజేయాలని, బిజెపి, ఆర్ఎస్ఎస్ చెప్పు చేతుల్లో రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని, తాము గతంలోనే ప్రకటించడం జరిగిందన్నారు. జనాభా లెక్కలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ విషయంలో బయట పడిందని ఆరోపించారు.ఇవి ప్రభుత్వ లెక్కలు కాదని, రెడ్లు రాసిచ్చిన లెక్కలని మండిపడ్డారు.అందుకే బిసి, ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కల్ని లక్షల్లో తగ్గించి అగ్రకులాల వారిని పెంచుకున్నారని ఆయన విమర్శించారు.క్రిమిలేయర్ ను వ్యతిరేకించిన వారు వర్గీకరణను కూడా వ్యతిరేకించాలని, రాజకీయ లబ్ధి కోసం వర్గీకరణకు మద్దతు ఇచ్చి క్రిమిలేయర్ ను వ్యతిరేకించడం సమంజసం కాదన్నారు.వర్గీకరణ చేసి మాలలను శత్రువులుగా చూపించిన రాజకీయ పార్టీల నాయకులు, పార్టీలపై ఎన్నికల్లో ఓడించడమే కాకుండా భౌతికంగా దాడులు చేయడానికి మలాలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.

# శ్రీ శివ మహా జాగరణ్ మహోత్సవం బ్రోచర్‌ను ఆవిష్కరించిన మాడిశెట్టి సదానందం గుప్తా



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః ఈనెల 26వ తేదిన జరిగే మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సత్తెన్నగల్లీలోని శ్రీశంకర్‌జీ,శ్రీహనుమాన్‌జీ దేవాలయంలో శ్రీ శివ మహాజాగరణ్ మహోత్సవం 13వ వార్షిక ఉత్సవాన్ని భారీ ఏత్తున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు శ్రీమహాశివరాత్రి జాగరణ్ సేవా సమితి అధ్యక్షులు మాడిశెట్టి సదానందం గుప్తా అన్నారు. ఆదివారం సత్తెన్నగల్లీలోని శ్రీ శంకర్‌జీ,శ్రీహనుమాన్‌జీ దేవాలయంలో ప్రత్యేకంగా మహాశివరాత్రి జాగరణ్ మహోత్సవంకు సంబంధించిన బ్రోచర్‌ను లాంఛనంగా సేవా సమితి ప్రతినిధులతోకల్సి ఆవిష్కరించారు. అనంతరం సదానందం గుప్తా మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 26వ తేది రాత్రి 8.00 గంటలకు ఆలయంలోగల కళ్యాణ మండపంలో వైష్ణోదేవి జాగరణ్ మండల్ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకులు ఎస్. రాజన్‌కుమార్,హరి ఓం మిశ్రా, నిహారిక (నిజామాబాద్),మోహిత్ రాస్ (బృందావన్),ఉత్తర్‌ప్రదేశ్ వారిచే ప్రత్యేకంగా వివిధ దేవతల వేషాధారణ పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో భక్తితన్మయత్వంలో ముంచేత్తుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు ఎస్. రాజన్‌కుమార్,డి. రాజేందర్ సింగ్,టి. సచిన్‌రాజ్ సింగ్,పి. రాజ్‌కుమార్,బి.నర్సింహులు గుప్తా,వై. శ్రీనివాస్ గుప్తా, గోపాల్‌సింగ్,సురేందర్‌సింగ్,విశ్వనాధ్ ఆనంద్‌కుమార్,టి. శ్రవణ్‌కుమార్,జె. పాండు,పి. లక్ష్మినారాయణ,సి. నవీన్,ఏ.శ్రీనివాస్ గుప్తా,పి. సందీప్ గుప్తా,కె. నరేష్ గుప్తా,ఏ. రవికుమార్,టి. కుల్‌దీప్‌సింగ్,జె.హరినాథ ఎన్.సురేష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రాందేవ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పేద ప్రజలకు వైద్య సేవలను మరింత అందుబాటులోకి : లక్ష్మీ కమలాకర్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :రాందేవ్ హాస్పిటల్ సమాజానికి సేవచేయడానికి ఎప్పుడు ముందుంటుంది, పేద ప్రజలకు వైద్య సేవలను మరింత అందుబాటులో తీసుకురావడం జరుగుతుందని ప్రముఖ రేఖీ థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ అన్నారు. ఆదివారం రాందేవ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడ, వెన్ను నొప్పి, స్పైన్ కు సమబందించిన మెగా వైద్య శిబిరం విజయవంతం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో సుమారు 400 మంది మెడ వెన్నునొప్పి సమస్యలతో బాధపడ్తున్న వారికి ఎంర్ఐ, సీటీ, ఇతర రక్త పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.ఈ ఉచిత వైద్య శిబిరం రాందేవ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కే. కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్యాంపుని వైద్య విభాగలలో చేయాలనీ విక్రందేవ్ రావు, మీరా రావ్, అపర్ణ రావ్, ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమాన్షు, ఆర్ ప్రసాద్, డాక్టర్ రాజేష్ సుంకర (ఆర్థోపెడిషన్ ), డాక్టర్ పవన్, డాక్టర్ మని కుమార్, డాక్టర్ జుబేర్, డాక్టర్ సత్యనారాయణ, భవానంద్ (ఓ టీ



టెక్నీషియన్ ), అడ్మిన్ మేనేజర్స్, హాస్పిటల్ స్టాఫ్ మన్మైండ్, మకియోడ్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వాయుపురిలో బీజేపీ విజయోత్సవ సంబురాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఢిల్లీ ఓటర్లు అభివృద్ధికి పట్టం కట్టారని బీజేపీ పార్టీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా ఆదివారం వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆదేశా ల మేరకు వాయుపురి చౌరస్తాలో బీజేపీ నాయకులు టపాసులు పేల్చి, స్వీట్స్ పంచి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఓంప్రకాశ్ మాట్లాడుతూ.. ఢిల్లీలో బీజేపీ ఘన విజయం చారిత్రాత్మక మన్నారు.ఈ అపూర్వ విజయాన్ని అందిం చిన ఢిల్లీ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో సైతం కాంగ్రెస్ ఇచ్చిన హామీ ల ను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని, దీంతో ప్రజలు ఆ పార్టీపై విరక్తితో ఉన్నారని తెలిపారు.భవిష్యత్తులో తెలంగాణలో కూడా బీజేపీ గద్దెనెక్కడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్య దిన పత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన దేవాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ బి. కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః "సూర్య" దిన పత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను దేవాదాయ శాఖ హైదరాబాద్ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ కమ్ బల్కంపేట దేవాలయం ఏగ్జిక్యూటీవ్ ఆఫీసర్ బొల్లంపల్లి కృష్ణ శనివారం బల్కంపేట దేవాలయంలోగల తన ఛాంబర్‌లో లాంఛనంగా సూర్య దిన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం బి.కృష్ణ మాట్లాడుతూ సూర్య దినపత్రిక అధికంగా బడుగు,బలహీన వర్గాల సమస్యలపై ఎంతో పోరాటంచేయడంవల్లనే, ఈ దినపత్రికకు బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలిచే దిన పత్రికగా ఎంతో పేరును సంపాదించుకుందన్నారు.

# మధురానగర్ నూతన పాలక మండలి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆదివారం రోజున మధురానగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన పాలక వర్గాన్ని మూజువాణి ఓటుతో ఎకగగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్. బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులుగా ఈశ్వరయ్య, ఎ. శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఎ. రాజు సాగర్, ఉపకార్యదర్శులుగా బి. ఎల్లయ్య గౌడ్, టి. భాను ప్రసాద్, వ్యవస్థాగత కార్యదర్శిగా ఎ. ప్రవీణ్ రెడ్డి మరియు కోశాధికారగా సి.హెచ్. మహేష్ కుమార్‌లను ఎన్నుకున్నారు.

# మహిళా వరల్డ్ కప్ క్రికెటర్ గొంగడి త్రిషను సన్మానించిన కాంగ్రెస్ నాయకుడు జలంధర్ రెడ్డి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో అండర్ 19 టి20 మహిళల వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌లో సత్తా చాటిన తెలుగు అమ్మాయి గొంగడి త్రిషను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్, ఎం.ఎన్. కుమార్, ప్రతాప్, అశోక్ కుమార్, శంకర్, ప్రవీణ్, వేణు, పాల్గొన్నారు.

# నెహ్రూనగర్‌లో కాంగ్రెస్ నాయకుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ లో శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులను కలిసి వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతరావు సహకారంతో మంజూరు చేయబడిన నిధుల తో మీ కాలనీలో సోమవారం నాడు డ్రైనేజీ పనులు ప్రారంభం కాబోతున్నాయని తెలిపా రు. ఇంకా మీ కాలనీలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకుని వస్తే, మైనంపల్లి హన్మంతరావు సహకారంతో పరిష్కారిస్తామ ని చెప్పారు. ఈ కార్యక్రమంలో నెహ్రూనగర్ కాలనీ పెద్దలు సుధాకర్, హబీబ్, ఎల్లం, దేవేందర్ సింగ్, నగేష్, ప్రశాంత్,ఇసాక్, మన్న న్, నాగరాజు, జాంగిర్, మోయిన్ తదితరు లు మాట్లాడుతూ...తమ కాలనీలో గత పది సంవత్సరాల నుంచి డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నా, ఎవ్వరూ పట్టించు కోలేదని వాపోయారు. పెండింగ్ లో ఉన్న ఈ డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం తామంతా స్థానిక కాంగ్రెస్ నేతలను కలవడం జరిగిందని చెప్పారు. వారు ఈ విషయాన్ని మైనంపల్లి హన్మంతరావు దృష్టికి తీసుకు వెళ్ళగా, దీనికి ఆయన వెంటనే స్పందించి, అధికారులకు ఫోన్ చేసి డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారన్నారు. తమ కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా తమ వంతు సహకా రాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉంద ని ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు కు, వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకు లు వెంకన్న, మంద భాస్కర్, శివాజీ, చందు, ఎల్లం, సలీం పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## డాక్టర్ వంశీ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్విని యోగపర చుకోవాలని వివేకానంద నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. వంశి రెడ్డి అన్నారు. వివేకానంద నగర్ కాలనీ వినాయక పార్క లో డాక్టర్ యన్ వంశి రెడ్డి ఆధ్వర్యంలో సుమన హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కాలనీవాసులు 100 పైగా పాల్గొన్నారు అని తెలిపారు.

# నూతన బోర్ వేయించిన దాతన్నగారి జగత్ రెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 09)ః దోమ మండల పరిధిలో నీ గుండాల గ్రామపంచాయతీలోని కొత్త కాలనీ( బావుల దగ్గర) దాదాపుగా 100 ఇండ్లు కలవు వీరికి త్రాగడానికి మంచినీరు కొరతగా ఉన్నందున ఇట్టి విషయం తెలుసుకున్న మనసున్ననాయకుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాతన్నగారి జగత్ రెడ్డి తన సొంత డబ్బులతో బోరు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, బోయిని బాలరాజ్ మాజీ ఎస్ఎంసి చైర్మన్, కురువ పూర్ణయ్య బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, కోళ్ల వెంకటయ్య, బోయిని వెంకటయ్య, కోళ్ల తిరుపతయ్య, ఏదుల నాగేష్, కోనేరు దత్తయ్య, చాకలిరమేష్, చింతి సాయిలు, పిట్ల వెంకటయ్య పాలేపల్లి ఎల్లప్ప, పిట్ల భీమయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
I SENIOR CIVIL JUDGE, CITY
CIVIL COURT, AT : HYDERABAD
E.P.No. 47 OF 2024
IN
O.S. No. 862 OF 2019
Between :
Shiva Kumar Singh
...DecreeHolder/ Plaintiff
And
G.Mohan
..Judgment Debtor/Defendant
To,
G.Mohan S/o. G.Beeraiah @ Veeraiah, Aged about: 32 years, Occ: Private Service, R/o.H.No.14-11-176, Mangalhat, Hyderabad, T.S. ...JDR/ Defendant
Please take notice that the above named DHR has filed the above EP for attachment of Ep schedule property i.eAll that house property bearing Municipal No.14-11-176, adm. 48 sq. yards, or 40.12 Sq. Meters, situated at Mangal hat, Hyderabad. and bounded by: NORTH : Neighbour's H.no. 14-11-177 SOUTH : 8 feet wide passage and Neighbour's H.no. 14-11-175 EAST : Neighbour's House WEST : Road and the above case is posted to 11 -3-2025 for your appearances kindly appear before the above court on the above said date at 10:30 A.M. by person or through a pleader failing which the Hon'ble court will decide the matter on merits.
// BY ORDER OF THE COURT //
M/S.A.CHANDRA SHEKAR
T.ABHISHEK SINGH
Advocates & Associates
# 14-10-151, Lower Dhoolpet,
Hyderabad. Cell: 939 130 1466
6303937822
Counsel For Plaintiff

## సీఎం రేవంత్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం : సీపీఎంఎల్ న్యూ డెమోక్రసి ఝాన్సీ

● అన్ని గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ ● 20వ తేదిన నిర్వహించే ప్రజా ప్రదర్శన బహిరంగా సభకు వేలాధిగా తరలిరావాలి

జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: కాంగ్రెస్ సీఎం రేవంత్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, వెంటనే 6 గ్యారంటీలను అమలు చేయాలని సీపీఎంఎల్ న్యూ డెమోక్రసి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ప్రధాన కార్యదర్శి ఝాన్సీ డిమాండ్ చేశారు. సీపీఎంఎల్ న్యూ డెమోక్రసి మేడ్చల్ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో జవహర్ నగర్ కార్పోరేషన్‌లో ఎన్నికల్లో సమయంలో ఇచ్చిన గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద కార్యదర్శి కామ్రేడ్ శివబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండానే వదిలేశారని విమర్శించారు. మహిళలకు ఇచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా 5 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. సీఎం, మంత్రులు పూటకో మాట మాట్లాడుతూ మాటల గారడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని నిలదీయడానికి ప్రజానీకం గొంతెతాలని పిలుపునిచ్చారు. ఈనెల 20వ తేదిన హైదరాబాద్ మహనగరంలో నిర్వహించే ప్రజ ప్రదర్శన బహిరంగా సభకు




వేలాధిగా తరలివచ్చి విజయవంతం చే యాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షురాలు అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అనురాధ, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు జయసుధ, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి, పిఎడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్యామ్, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ 320 హెచ్ ఆధ్వర్యంలో 'భగత్ రీజియన్ మీట్'




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి బాలాజీ గార్డెన్స్ లో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ 320 హైదరాబాద్ ఆధ్వర్యంలో భగత్ రీజియన్ మీట్ కార్యక్రమం ఘనంగా జరిగిం ది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా రీజియన్ పరిధిలోని వివిధ లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో అందచేస్తున్న సామాజిక సేవలను ప్రోత్సహిస్తూ, వారికి ఎంపీ చేతుల మీదుగా మోమెంటోలను ప్రదానం చేశారు. సామాజిక సేవే ధ్యేయంగా ముందడుగు వేస్తున్న లయన్స్ క్లబ్ వారి సేవలను ఎంపీ ఈటల రాజేందర్ కొనియాడారు. ఈ కార్య క్రమంలో ప్రముఖ వ్యాఖ్యాత డాక్టర్ ఎం. మల్లికార్జునరావు, రీజియన్ ఛైర్మన్ జీడి బాలచందర్ గౌడ్, పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఎ.లింగారెడ్డి, రవీంద్రనాథ్ గుప్తా, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు గంపా నాగేశ్వర్ రావు, విశ్వేశ్వర్ రావు, పాండు రంగారావు, సాంబ శివరావు, సిహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### - తెలంగాణ సెక్యూర్ డ్రైవర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బైరగోని రాజు గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అసంఘటిత కార్మికులుగా ఉన్న లక్షలాదిమంది డ్రైవర్లకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ సెక్యూర్ డ్రైవర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బైరగోని రాజు గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ సెక్యూర్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కొంతం మహేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా బి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పొడుగు శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శులుగా జి.అనిల్, డి. పవన్, కోశాధికారిగా జె. కుమార్, సలహాదారులుగా వంగ కృష్ణేశ్వర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా నరసింహ, పి. మహేందర్, సిహెచ్. రమేష్, ఎన్.ఎం. మహేష్, వై. వీరన్న లు రాష్ట్ర సమితి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అయన వెల్లడించారు. ఈ సందర్భంగా బైరగోని రాజు గౌడ్ మాట్లాడుతూ డ్రైవర్ లైసెన్స్ పై ఉన్న ప్రమాద బీమా 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి, సాధారణ మరణం పొందితే కూడా వర్తింప జేయాలని కోరారు. కుల, మత బేధంలేకుండా అర్హులైన ప్రతియొక్క డ్రైవర్ కు సబ్సిడీ వాహనాలు ప్రభుత్వం అందించాలని అన్నారు. పెంచిన గ్రీన్ టాక్స్ మరియు క్వార్టర్ టాక్స్ లను తగ్గించాలని, ఓలా, రాపిడో, ఉబెర్ లను నిషేధించి ప్రభుత్వమే రవాణా ఆప్ ను రూపొందించాలని అయన డిమాండ్ చేసారు. పెరిగిన పెట్రోల్, గ్యాస్, డీజిల్ రేట్లకు అనుగుణంగా ఆటో, క్యాబ్ చార్జీలు పెంచాలని అలాగే అర్హత కలిగిన ప్రతి డ్రైవర్లకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించాలని బైరగోని రాజు గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు విజ్ఞప్తి చేసారు.

## ఢిల్లీ ప్రజలు దిమ్మదిరిగే తీర్పు ఇచ్చారు

### కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అవినీతి పరులను చీపురుతో ఊడ్చి పారేసి, ఢిల్లీ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద శేఖర్ యాదవ్ అన్నారు. శనివారం వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఓట్లు వేసి ఎన్నుకున్న ప్రజల సంక్షేమం మరచి పోయి, స్వంత లాభం చూసుకునే వాళ్ళని ప్రజలు క్షమించబోరన్నారు. లిక్కర్ దందాతో కాలం గడిపి నోళ్ళకు ఢిల్లీ ప్రజలు దిమ్మదిరిగే తీర్పు నిచ్చారని తెలిపారు. ఆ రాష్ట్ర ఓటర్లు ఇచ్చిన తీర్పును స్వాగ తిస్తున్నామని ఈ సందర్భంగా ఢిల్లీ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బీజేపీని అధికారంలోకి తీసుకుని రావడానికి పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి ఫలితం అన్నారు. ఈ విజ యానికి సైనికులుగా పని చేసి 26 ఏళ్ళు తర్వాత ఢిల్లీ పీఠంపై కమలం జెండా ఎగుర వేసిన పార్టీ శ్రేణులకు శుభాభి నందనలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశించినట్లుగానే ఢిల్లీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడిందని, ఇదే స్ఫూర్తి తో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ శ్రేణులు చురుకుగా పని చేసి, బీజేపీని అధికారంలోకి తీసుకుని వస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# విజయవంతంగా ముగిసిన ప్రమాణ-2025

### అలరించిన సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు- విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక సాంకేతిక సాంస్కృతికోత్స వాలు ఆదివారం నిర్వహించిన ఈడీఎం -డీజే నైట్ తో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలలో విశ్వవిద్యాలయం లోని వివిధ విభాగాల విద్యార్థులు తమ ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించి, ప్రేక్షకుల మన్ననలను చూరగొనడమే గాక,బోలెడంత ఆత్మవిశ్వాసాన్ని ప్రోదిచేసుకున్నారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్. రూపేష్, ఆత్మీయ అతిథిగా పాల్గొన్న సిన్నాక్స్ గ్రూపు ముఖ్య కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు బ్రహంజ్ ప్రమాణ-2025ను లాంఛనంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా ప్రసంగించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలలో విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలను నిర్వహించారు. పలు కార్యశాలలు, ఆటో ఎక్స్ పో. బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ తో పాటు వివిధ పోటీలు, ర్యాంప్ వాక్, నృత్యాలు,పాటల పోటీలను నిర్వహించారు. ఇవన్నీ విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఉపకరించాయనడం లో సందేహం లేదు. కళాకారుల ప్రతిభా ప్రదర్శన విభాగంలో నికితా గాంధీ, మంగ్లీ తమ హుషారు పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఇక చివరి రోజు ప్రపంచ ప్రసిద్ధ జూలియా బ్లిస్, పీఆర్



వో బ్రదర్స్ యొక్క అద్భుతమైన ఈడీఎం- డీజే నైట్ ప్రదర్శనతో ప్రమాణ -2025 విజయ వంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్థులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి వారి గమనాన్ని కొత్త కోణంలోకి తీసుకెళ్లింది. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలు, ఇతరత్రా కార్యక్రమాలలో జంట నగరాలలోని పలు కళాశాల లకు చెందిన విద్యార్థులు కూడా పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు పర్యవేక్షణలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ పి త్రినాథరావు, డైరక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధి రాహుల్ మండల్, పలువురు అధ్యాపకులు, ప్రమాణ కోర్ కమిటీ సభ్యులు ఈ వేడుకలను పర్యవేక్షించి, విజయవంతంగా పూర్తయ్యేలా కృషిచేశారు.

## దుండిగల్ మున్సిపల్‌కు నూతన మున్సిపల్ కమిషనర్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపల్ కు నూతన కమిషనర్ గా వెంకటేశ్వర్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని దుండిగల్ మున్సిపల్ నూతన కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వెంకటేశ్వర్ నాయక్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్మాట్లాడుతూ దుండిగల్ మున్సిపల్ అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని, ప్రజలు అధికారులు అందరి కృషితో పట్టణాభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# దీపక్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన కేశబోయిన శ్రీధర్



హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులై , ప్రమాణ స్వీకారానికి నగర కార్యాలయానికి విచ్చేసిన లంకల దీపక్ రెడ్డికి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశ బోయిన శ్రీధర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ నుంచి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కేశబోయిన శ్రీధర్ మాట్లాడుతూ.. రాబోయే జిహెచ్ఎంసి, అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ మెజారిటీ సీట్లు సాధించి అధికారంలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

మధురానగర్ శ్రీ అభయాంజనేయస్వామి వారి దేవస్థానంలో

# ఈనెల 23 నుండి మాఘమాస హనుమత్ వైభవ ఉత్సవాలు

## రాష్ట్రంలో తొలిసారి 25న లక్ష అరటి పండ్లతో అర్చన





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ హెచ్-బ్లాకులో ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి వారి దేవస్థానంలో ఈనెల 23 నుండి 25 వ తేదీ వరకు మాఘమాస హనుమత్ వైభవ ఉత్సవాలు విశేషంగా జరుపబడతాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు తోటకూర నరసింహారావు, తోటకూర వెంకట రమణ తెలిపారు. ఈ మేరకు ఆలయం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి వారి దివ్య మంగళా శాసనములతో శ్రీశ్రీశ్రీ అష్టాక్షరి సంపత్‌కుమార్ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో మాఘమాస శ్రీ హనుమత్ వైభవ ఉత్సవాలు విశేషముగా జరుగుతాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఈనెల 23వ తేదీ (ఆదివారం) ఉదయం 7 గంటలకు తేనెతో (మధు పర్కంతో) విశేషముగా అభిషేకం, ఉదయం 9 గంటలకు మన్యుసూక్త హోమం జరుగుతాయని తెలిపారు. తిరిగి సాయంత్రం 6 గంటల నుండి సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం అభయాంజనేయ స్వామి వారికి విశేష తులసి సహస్ర నామార్చన, సహస్ర దీపాలంకార సేవ జరుగుతాయని వివరించారు. ఇక 24వ తేదీన ఉదయం 7 గంటల నుండి 24 గంటలపాటు అఖండ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహింపబడుతుందని తెలిపారు. ఈనెల 25వ తేదీన మంగళవారం ఉదయం 7:30 గంటల నుండి శ్రీ అభయాంజనేయస్వామి వారికి విశేష పంచామృత అభిషేకం జరుగుతుందని వివరించారు.

**రాష్ట్రంలోనే తొలిసారి లక్ష అరటి పండ్లతో అర్చన...**

తెలంగాణా రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారి మధురానగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఈనెల 25న ఉదయం 9 గంటలకు స్వామి వారికి లక్ష కదళి ఫల (అరటి పండ్ల) అర్చన విశేషంగా జరుగనుందని వ్యవస్థాపక ధర్మకర్తలు తోటకూర నరసింహారావు, తోటకూర వెంకట రమణ తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం 1 గంట నుండి అన్నదాన కార్యక్రమం, తిరిగి సాయంత్రం 6:30 గంటల నుండి తిరువీధి ఉత్సవ కార్యక్రమం జరుగుతుందని వారు వివరించారు. సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు పవన్‌కుమార్ స్వామి, అర్చకులు వీరేశం శర్మ, సత్యంబాబు, మహేశ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పటేల్‌కుంట చెరువులోని గుర్రపు డెక్కను తొలగించాలని వినతి



నాచారం, మేజర్‌న్యూస్ : నాచారం పటేల్‌కుంట చెరువులోని గుర్రపు డెక్కను తొలగించాలని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌కు స్థానిక కాలనీ వాసులు వినతి పత్రం ఇచ్చారు. నాచారం పటేల్‌కుంట చెరువులో విపరీతంగా పెరిగిన గుర్రపు డెక్క వలన దోమల సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. చెరువులో నుండి కొంత మేర తొలగించిన గుర్రపు డెక్కను చెరువు కట్టపై వేసి వదిలివేయడంతో ఎరుకలబస్తీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే పటేల్‌కుంట చెరువులోని గుర్రపు డెక్కను తొలగించే పనులను చేపట్టాలని స్థానికులు కార్పొరేటర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు త్వరలోనే గుర్రపు డెక్క తొలగించి చెరువు చూట్టు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కాలనీ వాసులు జీవన్‌కుమార్, అనంతచారి, సయ్యద్ ఇబ్రహీం, సత్తార్, సలీం, రబ్బానీ, రమేష్ పాల్గొన్నారు.

# హోసన్నా ప్రార్థన లో పాల్గొన్న ఆదం సంతోష్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా లోని హోసన్నా పంతికోస్టల్ చర్చిలో ఆదివారం రోజున ప్రేయర్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సికింద్రాబాద్ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్.

# కేంద్ర, రాష్ట్ర సర్వీసుల్లో ఉన్న స్పౌజ్ బాధితుల సమస్యలను తీర్చాలి

## తెలంగాణ సెంట్రల్ స్పౌజ్ ఫోరం నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్ర ,రాష్ట్ర సర్వీసుల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలను ఒకే చోటుకు బదిలీ చేసి స్పౌ జ్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి తీర్చాలని తెలంగాణ సెంట్రల్ స్పౌజ్ ఫోరం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఉద్యోగులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి ప్రధాన కార్యదర్శి నాందేడ్ జాదవ్ మాట్లాడారు. 317 జీవో కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఏర్పడిన భార్యాభర్తల సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యను కూడా పరిష్కరించాలని వారు కోరారు. ఎన్నికల హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. జీవో నెంబర్ 317లో సవరణలు చేసి 854 మంది. రాష్ట్ర ప్రభుత్వ,లోకల్ బాడీలకు చెందిన ఉద్యోగ ఉపాద్యాయ స్పౌజ్ బదిలీలు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో రాష్ట ప్రభుత్వం, స్పౌజ్ కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయలను పరిగనలోకి తీసుకోక పోవడంతో అనేకమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. దీనికోసం గత 2 నెలలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు కాబినేట్ సబ్ కమిటీ, మంత్రులను అనేక సార్లు కలిసి వినతి పత్రాలు సమర్పించారు. దీనికి క్యాబినెట్ సబ్ కమిటీ సానుకూలంగా స్పందించి సెంట్రల్ స్పౌజ్ ను కూడా స్టేట్ స్పౌజ్ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీనిని వెంటనే పరిష్కరించి తమ సమస్యను తీర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శైలజ, ట్రెజరర్ రవీందర్, అడిషనల్ సెక్రటరీ నారాయణ, అడ్వైజర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైకాలజిస్ట్స్ కౌన్సిల్‌ను ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలి

## తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా.మోతుకూరి రాంచందర్




హైదరాబాద్ / మేజర్ న్యూస్ : సైకాలజిస్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు అయ్యే వరకు పోరాడుతునె వుండాలని ఆసోసోయేషన్ రాష్ట్ర అధ్యక్షులు, మోతుకూరి రాంచందర్ స్పష్టం చేశారు. ఆదివారం జరిగిన హైదరాబాద్ జిల్లా తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ సమావేశంలొ ఆయన మాట్లాడుతూ సైకాలజి స్టులు సంఘటితంగా పొరాటం చేసినట్లైతె అసాధ్యమేమి కాదన్నారు . తెలంగాణ లోని సైకాలజిస్ట్ లందరు సంఘ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగ సమాజానికి ఉపయుక్త మైన సేవలని అందించాల న్నారు. పరీక్షల సమయం కాబట్టి విద్యార్థు ల్లో, పరీక్షలంటె భయం పోగొట్టల్సిన బాధ్యత సైకాలజిస్ట్ లపై ఉందని అన్నారు. సంఘ పునర్ వ్యవస్తీకరణ లో భాగంగా తెలంగాణ లోని 24 జిల్లలకి అధ్యక్షులని, కమీటీలను 4 గురు కన్వీనర్ లని ప్రకటించడం జరిగినదని అన్నారు. ఈ కమిటే లన్ని సమాజం లోని మానసిక రుగ్మతల నివారణకు కృషి చేయాల న్నారు. రాష్ట్రా కమిటీని క్రియాశీలకంగా , అంకిత భావంతో పనిచేసె సైకాలజిస్ట్ లతొ పునర్వ్యవస్థీకరించడం జరి గిందన్నారు టి.పి. ఏ హైదరాబాద్ జిల్లాకు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి సైకాలజిస్ట్ నాయకత్వ లక్షణాల తో ఒక శక్తి గా ఎదగాలని, ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. సమజాంలో పెట్రేగి పోతున్న విపరీత ధోరణుల పై వెంటనే ప్రతి సైకాలజిస్ట్ స్పందించాలని అన్నారు. కార్య క్రమం లో సంఘ రాష్ట్ర కోశాధికారి డా.శ్రీపూజ, ఉపాధ్యక్షులు డా. వెంకటేశ్వర్లు ,ఏ.సుధాకర్, నాయకులు .బాలసుబ్రహ్మన్యం, అయ్యోరి శ్రీధర్, రాధారాణి,రోజ,సొనాలి నాగ్దెవ్,స్నెహలత, వషిష్ట,పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలి : పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాంధీ ఉట్ల చంద్రారెడ్డి ని శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ పాపిరెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని అన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన ప్రెసిడెంట్ కాలనీ వాసులందరికి ఎల్లవేళాలో అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ , ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని అన్నారు. అదేవిధంగా ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలియచేసారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## -గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం ప్రజలు తమ ఆరోగ్యంపట్ల ఎంతో శ్రద్ధ తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ అన్నారు. ఆదివారం జాంబాగ్‌లోని యాదవ సంఘం భవనంలో అగర్వాల్ మానవ సేవా మంచ్, జాంబాగ్ యాదవ సంఘంల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ వైద్య శిబిరంలో బి.జె.పి. గోల్కొండ జిల్లా అధ్యక్షులు వి. పాండు యాదవ్, విఠోబా దేవాలయ కమిటీ అధ్యక్షులు వి. కిషన్ యాదవ్,గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం అధ్యక్షులు బోయిని వెంకటేష్ యాదవ్,కోశాధికారి ఏషం మనీష్ యాదవ్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏమ్మెల్యే టి. రాజాసింగ్ మాట్లాడుతూ అగర్వాల్ మానవ సేవా మంచ్,జాంబాగ్ యాదవ సంఘంలు స్వచ్ఛంధంగా ముందుకువచ్చి,పేద ప్రజలకు ఉచితంగా వైద్య చికిత్సలు,మందులు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 300 మందికి ఉచితంగా వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్,స్వరూప్,ఏషియన్,ఈ.ఎన్.టి.,కేర్,ఎన్.కె.డెంటల్ ఆసుపత్రికి సంబంధించిన వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# యూజీసీని కీలుబొమ్మలా ఆడిస్తున్న కేంద్రం

- ప్రొఫెసర్ హరగోపాల్ ఆందోళన
- వర్సిటీల ప్రమాణాల్ని దిగజార్చే నిర్ణయాలు
- ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థని, కేంద్రం తన సొంత ఎజెండా అమలుపరిచేందుకు కీలు బొమ్మలా ఆడిస్తూ వర్సిటీల ప్రమాణాల్ని దిగజార్చే నిర్ణయాలు చేస్తుందని, ఇది ప్రజాస్వామ్యానికి పెనుప్రమాదమని, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన యూజీసీ నూతన మార్గదర్శకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రొఫెసర్ హరగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం డిమాండ్ చేశారు. హైదారాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షతన 'యూజిసి 2025 నిబంధనలు – విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి పై దాడి' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో ముఖ్య అతిధులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, అతిధులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగరాజ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు రామకృష్ణ పాండ, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హర గోపాల్ మాట్లాడుతూ.. కేంద్రంలో అభివృద్ధి నినాదం పేరుతో మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పక్కనబెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా పాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తూ విద్య కాషాయికరణకు పూనుకున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ.. ఇప్పటి వరకూ వైస్ ఛాన్సలర్ (వీసీ)ల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో సెర్చ్ కమిటీ వేస్తూ వస్తోందని, ఈ కమిటీలో ముగ్గురు సభ్యులు యూజీసీ ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదించిన సభ్యుడు, యూనివర్సిటీ కౌన్సిల్ ప్రతినిధి ఉంటున్నారని, ఈ సెర్చ్ కమిటీ సీనియారిటీ, అర్హతలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ముగ్గురు పేర్లను సూచిస్తుంది. ఆ ముగ్గురు పేర్లను రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్కు పంపుతుందని, ఆ ముగ్గురిలో ఒకరిని గవర్నర్ వీసీగా ఎంపిక చేస్తారు. కానీ ఇప్పుడు యూజిసి 2025 సవరించిన నియమాలు వైస్ ఛాన్సలర్ల ఎంపికలో రాష్ట్ర గవర్నర్లకు ఎక్కువ అధికారాన్ని ఇస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగరాజ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు రామకృష్ణ పాండ, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు ఉన్నత విద్యలో పూర్తిస్థాయి కార్పొరేట్ సంస్కృతిని చొప్పిస్తుందని అలాగే ఉపాధ్యాయులకు నిర్దిష్ట బోధన సమయం ప్రస్తావించలేదని, నెట్ అవసరం లేకుండా మాస్టర్స్ డిగ్రీ ఉంటే చాలు అంటూ 55 శాతం మార్కులతో మాస్టర్స్ సాధించిన వారిని యూజీసీనెట్లో అర్హత సాధించకపోయినా అసిస్టెంట్ ప్రొఫెసర్గా నేరుగా నియమించుకోవచ్చని పేర్కొనడం బాధాకరమని అన్నారు. ఇప్పటికే తమిళనాడు, కేరళ వంటి అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వాలు వీసీల నియామకంపై గవర్నర్లతో విభేదిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో విశ్వవిద్యాలయాల సైదాంతిక నియంత్రణ కార్పొరేట్ శక్తులు లాభదయాక సాధనగా, హిందుత్వ ప్రచార సాధనలాగా మారకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉందని, యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలు వ్యతిరేకంగా ఉద్యమించడానికి విద్యార్థులు సమయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఆఫీస్ బేరర్స్ ఎన్ ఎ స్టాలిన్, సంఘమిత్ర జెనా, కే. శివారెడ్డి, కబీర్, హమీమ్ హంజా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, మాజీ రాష్ట్ర కార్యదర్శి విజయ సారథి రెడ్డి, ఓయూ రిటైర్డ్ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఇటికాల రామకృష్ణ, బానోత్ రాఘురాం, గ్యార క్రాంతి, బరిగల వెంకటేష్, రాజు, రహమాన్, నాగజ్యోతి, రాష్ట్ర నాయకులు చైతన్య, వంశీ వర్ధన్ రెడ్డి, మచ్చ రమేష్, అన్వర్, పవన్, హరిష్, సంతోష్, శరత్, జనార్ధన్, అరుణ్, వివిధ రాష్ట్రాల, జిల్లాల నుంచి వచ్చిన ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం కుల గణనను రీ సర్వే చేయించాలి

- బీసీ జనాభాను సంపూర్ణంగా లెక్కించలేదు
- బీసీలను అణిచివేసే కుట్రలు
- బహిరంగ లేఖ విడుదల
- సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణను రీ సర్వే చేయించాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన లెక్కలు తప్పుల తడకగా ఉందని ఆరోపిస్తూ ఆదివారం నాడు ఉదయం ఎల్. బి. నగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వే రిపోర్ట్ లో లోపాలున్నా యన్నారు. తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభాతో పాటు బీసీల జనాభాను తగ్గించి చూపారని రాజు ఆరోపించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వేను మళ్ళీ రీసర్వే చేయాలని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తుందని, సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ కుల సర్వే రిపోర్ట్ లో అనేక లోపాలు, తప్పిదాలు ఉన్నాయని పార్టీ రాష్ట్ర ఇంచార్జి కె వి గౌడ్ ఆరోపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి. నాలుగు పేజీల బహిరంగ లేఖ ఈ సందర్భంగా మీడియాకు విడుదల చేసినారు. ఇకనైనా సమాజం మేల్కోవాల్సిన అవసరం ఉన్నదని ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ, కుల సర్వే రిపోర్టును బూత్ లెవెల్, వార్డులు, గ్రామాలు, టౌన్స్, పట్టణాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గం, పార్లమెంటు నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో అందరికీ అందుబాటులో, ఉంచాలని కోరారు. ఈ నిరసనకు బిసి ఇంటలెక్చువల్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మద్దతు గా హాజరయ్యారు. సోషల్ జస్టిస్ పార్టీ స్పోక్స్ పర్సన్ కొండల్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్న శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి బాలస్వామి యువజన విభాగం అధ్యక్షులు అనిల్ రజక, సంచారజాతుల సంగం అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ గోర శ్యామ్ సుందర్ గౌడ్, బీసీ నేతలు, మేడిగ శ్రీధర్, బోయపల్లి శ్రీరాములు గౌడ్, పుష్పగిరి, మారోజు రామాచారి, విశ్వనాథుల పుష్పగిరి, సల్వాచారి, నక్క మహేష్ యాదవ్, కాశంశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 4వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాన్ని సాధించిన సీనియర్ సిటిజన్స్ మాస్టర్స్ గ్రూప్




సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం 4వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వాహకులు పి.వి. శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఛాంపియన్‌షిప్ పోటీలకు తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుంచి సుమారు 3వేల మంది స్టూడెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్ మాస్టర్స్ గ్రూప్ మాస్టర్స్ మెంబర్స్ అయిన సీనియర్ సిఫూ. డా. జి. అజీత్‌కూడ పాల్గొని మెడల్‌ను సాధించారు. అదేవిధంగా ఎస్. దుర్గా రావు, గోవిందరాజు, ఉషా, భాషాలుకూడ పాల్గొని మెడల్స్‌ను సాధించారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

–బీఆర్ఎస్ నేత భాగ్యానంద్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి సహకారంతో కాలనీలలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత భాగ్యానంద్ రావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు మేరకు బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ నాయకులతో కలిసి ఆయన నెహ్రూనగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కాలనీలో ఒకటి, రెండు రోజులలోనే డ్రైనేజీ వర్క్స్ ప్రారంభమవు తాయని స్థానికులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీనుద్దీన్, గద్వాల వంశీ ముదిరాజ్, ఉస్మాన్, జోగు శ్రీనివాస్, గౌలీకర్ శైలేంధర్, బుద్ధి నర్సింగ్ రావు, బాలస్వామి, నాగరాజు రాందాసు, నవాబ్, కాశీనాథ్ యాదవ్, మారుతీ ప్రసాద్, జానీ, స్వామి తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శించిన 'నందికంటి'



మల్కాజిగిరి డివిజన్ సర్దార్ పటేల్ నగర్ లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్ యాదవ్ సోదరుడు నరసింహ యాదవ్ మృతి చెందారు. సమాచారం తెలుసుకొన్న రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ నేత, నందికంటి శ్రీధర్ ఆదివారం మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల ను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయనతో పాటు సంతాపం తెలిపిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేశెట్టి రాములు, ఎండీ అలీ తదితరులు ఉన్నారు.

**–(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)**

సూర్య
www.suryaa.com



మాజీ కౌన్సిలర్లు అనంతరెడ్డి-సబితా ఆంజనేయులుగౌడ్‌లను

# ఆత్మీయంగా సత్కరించిన శిల్పానగర్ అసోసియేషన్ ప్రతినిధులు...





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనాగారం మున్సిపాలిటీ ఈ.సి.ఐ.ఎల్.లోని శిల్పానగర్ కాలనీ అభివృద్ధికి ఎంతో కృషిచేసి,కాలనీవాసుల ఆదరణను చూరగొనడంలో ఎంతో సహకారం అందించిన వార్డు నెం. 6 మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డిగారు,వార్డు నెం.7 మాజీ కౌన్సిలర్ సబితా అండ్ ఆంజనేయులుగౌడ్ గారికి శిల్పానగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లుగా అనంతరెడ్డి, సబితా ఆంజనేయులుగౌడ్‌లు పదవి విరమణ గావించిన నేపథ్యంలో మాజీ కౌన్సిలర్లకు ఆదివారం ప్రత్యేకంగా శాలువాకప్పి,పూలబొకే అందజేసి,ఆత్మీయ సత్కారం కార్యక్రమం ఘనంగా నిర్వహించి, వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. మాజీ కౌన్సిలర్లను ఘనంగా సత్కరించిన వారిలో మహిళా నాయకులు చింతల జయషీలా, వాణి, ఆమని,కావ్య,మంజుల,శోభ,శిల్పానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రమణరెడ్డి,ఉపాధ్యక్షులు చింతల మురళి,ప్రధాన కార్యదర్శి జి.ఎస్. విల్సన్,ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డిలు పాల్గొని మాజీ కౌన్సిలర్లకు ఘన సత్కారం చేశారు. అనంతరం శిల్పానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తమ కాలనీ సంక్షేమానికి మాజీ కౌన్సిలర్లు అయిన అనంతరెడ్డి,సబితా ఆంజనేయులు గౌడ్ గారులు చేసిన సేవలను తమ కాలనీవాసులు ఏమాత్రం మర్చిపోరని,వారు తమ కాలనీ అభివృద్ధికి అందించిన సేవలు కాలనీవాసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. మాజీ కౌన్సిలర్లు తమ ఐదేళ్ళ పదవి కాలంలో శిల్పానగర్ కాలనీ అభివృద్ధికి అందించిన సేవలవల్ల నేడు తమ కాలనీ పరిసరాల రూపురేఖలు ఎంతో మారిపోయావన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్లు అనంతరెడ్డి, సబితా ఆంజనేయులుగౌడ్‌లు మాట్లాడుతూ తమమీద ఎంతో నమ్మకంతో తమను వార్డు నెం.6,7లకు కౌన్సిలర్లుగా ఏన్నుకున్నందుకు,తమ తరపున వార్డు ప్రజలకు, కాలనీవాసులందరికి పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. తమకు ప్రజా సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే తాము ఏన్నికల్లో కౌన్సిలర్లుగా పోటీచేశామని,అందుకు వార్డు ప్రజలు,కాలనీవాసులుకూడ తమకు సంపూర్ణ మద్ధతును ప్రకటించడంవల్లనే, తాము వార్డు కౌన్సిలర్లుగా ఏన్నికయ్యామని, వార్డు ప్రజలు తమమీద ఉంచిన నమ్మకాన్ని ఏమాత్రం తాము వమ్ము చేయకుండా తమ ఐదేళ్ళ పదవి కాలంలో తమవంతు బాధ్యతగా అన్ని విధాలుగా వార్డు నెం.6,వార్డు నెం.7 పరిధిలోని కాలనీలు,బస్తీల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. శిల్పానగర్ కాలనీవాసులు తమపట్ల ఎంతో ప్రేమాభిమానాలు చూపి, తమ పదవి విరమణ కార్యక్రమాన్ని ఎంతో ఆత్మీయంగా నిర్వహించి,తమను ఎంతో ఘనంగా సత్కరించినందుకు ప్రత్యేకంగా శిల్పానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్లు అనంతరెడ్డి, సబితా ఆంజనేయులుగౌడ్‌లు తెలిపారు.

## మధుసూదన్ నగర్ కాలనీతో విడదీయరాని అనుబంధం ఉంది : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మధుసూదన్ నగర్ కాలనీ వాసులతో తనకు విడదీయ రాని అనుబంధం ఉందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ఆదివారం ఆయన, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ తో కలిసి మధు సూదన్ నగర్ కమ్యూనిటీ హాల్ లో కాలనీ వాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా వారిని, కాలనీవాసులు,పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ...ఈ కాలనీవాసులతో తనకు సుమారు 25 ఏళ్ళ అనుబంధం ఉందని తెలిపారు. కాలనీలో ప్రతి సమస్య తనకు తెలుసునని అన్నారు. మధుసూదన్ నగర్ కాలనీ సమగ్రా భివృద్ధికి తన వంతు కృషి, సహకారం ఎల్ల వేళలా ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత తాను మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు జవాబుదారిగా పని చేస్తునని తెలిపారు. ప్రజల సమస్యల పరి ష్కారానికై చొరవ చూపిస్తూ, అన్ని కాలనీల ను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రతి సమస్యను ప్రభుత్వ అధికారులు, అవసరమైతే రాజకీయాలక తీతంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆయన దృష్టికి తీసుకెళ్తున్నానని చెప్పారు. అదే విధంగా మధుసూదన్ నగర్ కాలనీ వాసుల వినతి మేరకు ఇక్కడ నూతనంగా నిర్మించిన వార్డు కార్యాలయాన్ని, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు అప్పగించే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని ఆయన హమీని చ్చారు. ఈ విషయమై ఎమ్మెల్యే, వెంటనే మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజు తో ఫోన్ లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ గుడిమెట్ల సూర్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, కాలనీ వాసులు సుబ్బారావు, చంద్ర శేఖర్, సుదర్శన్, రఘు యాదవ్, బాలకృష్ణ, మెహర్ బాబా తదితరులు పాల్గొన్నారు.



# వర్గీకరణను అడ్డుకోకపోతే మాలలకు ఇక భవిషత్తు లేదు

### అల్ ఇండియా ఎస్సి, ఎస్టీ, అడ్వకేట్స్ ఫోరమ్



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : ఎస్సి వర్గీకరణ అడ్డుకోకపోతే మాలాల జీవితాలు, భవిషత్తు లేదని, సుప్రీం కోర్ట్ న్యాయవాది, ఆల్ ఇండియా ఎస్స, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్, జాతీయ చైర్మన్, సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ హెచ్చరించారు. ఆదివారం సూర్య లోక్ కాంప్లెక్స్ లో జరిగిన మాల న్యాయవాదు ల సమ్మేళనం లొ ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ వారసు లైన మాల జాతిని, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు దక్కనీ కుండా రాజ్యాంగ హక్కులను కాలారాస్తు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ పూనుకోవడం ద్రోహం అన్నారు. మాలల మద్దతు తో గద్దెనెక్కి న రేవంత్ ప్రభుత్వం, వర్గీకరణ కు అనుమతి చ్చి మాలలకు ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాలాల జనాభా ను తక్కువగా చూపి, మాదిగల శాతాన్ని అధికంగా చూపి వారికే 9శాతం రిజర్వేషన్లు కేటాయించడం రాజ్యాంగ, సామాజిక సూత్రలకు విరుద్ధం అన్నారు. ఎస్సి జాబితాలోని 59 కులాలలో, 57కులాలకు రిజర్వేషన్ ల కేటాయింపులు జగకపోవడం ప్రభుత్వ మోస పూరిత విధానాలకు నిదర్శనం అని ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వర్గీకరణ నిర్ణయం ద్వారా మొత్తం దళిత జాతీకి తీవ్ర స్థాయిలో నష్టం జరుగు తుందని వడ్లమూరి ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం వర్గీకరణ ను రద్దు చేయాలనీ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 14న జరుప తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను ప్రజలు జయప్రదం చేయాలని,రాష్ట్ర వ్యాప్తంగా మాలలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వడ్లమూరి పిలుపు ఇచ్చారు. వర్గీకరణ ను అడ్డుకోకపోతే మల జాతికి భానిసత్వం తప్పదన్నారు. కార్యక్రమం లొ అల్ ఇండియా ఎస్సి,ఎస్టీ, అడ్వకేట్స్ ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర,కార్యనిర్వాహాక అధ్యక్షులు. మద్దెల రాయప్ప, మాలమహానాడు, తెలంగాణ రాష్ట్ర, ప్రధాన కార్యదర్శి, నక్కా దేవేందర్ రావు, నాయవాదులు, గోలి నరేష్, సంకు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఢిల్లీలో బీజేపీ విజయడంకా మోగించింది



కొంపల్లి మేజర్ న్యూస్ : ఢిల్లీలో బీజేపీ విజయడంకా మోగించిన సందర్భంగా గండిమైసమ్మ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకుని విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర%శీ%లో ఎలక్షన్ పెట్టిన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తిస్గడ్, రాజస్థాన్, హర్యానా ఈ రోజు ఢిల్లీ ఇలా ప్రతి రాష్ట్రంలో మోడీ పాలనకు పట్టం కడుతున్నారు అంటే ప్రధాని చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు, దేశ భద్రత అని తెలిపారు. అలాగే మొన్న పెట్టిన జన రంజకమైన బడ్జెట్ మధ్యతరగతి పది లక్షల లోపు ఇన్కమ్ టాక్స్ మాఫీ చేసిన సందర్భంగా ముందుగా నరేంద్ర మోడీచిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యాంరావ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మల్లేష్ యాదవ్, బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు ఎస్ సత్యనారాయణ రెడ్డి, సత్తిరెడ్డి, ఆకుల మల్లేష్, పిట్ల లక్ష్మణ్, మేడోజు రమేష్ చారి, యువమోర్చ కన్వీనర్ ఆకుల విజయ్, ఎస్టీ మోర్చా నాయకులు ఎం వెంకటేష్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ భానుప్రసాద్ గౌడ్, యశ్వంత్ రెడ్డి, అనిల్, జీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నాచారం, మేజర్‌న్యూస్ : తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన సందర్భంగా ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లం నరేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ హెచ్.ఆర్.మోహన్, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, మహంకాళీ టెంపుల్ చైర్మెన్ జి.కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూతనకంటి రాజు, జనరల్ సెక్రటరీ మహేష్ యాదవ్, మహంకాళీ టెంపుల్ ధర్మకర్త పూర్ణిమ, బండారు రఘు, గద్ద క్రాంతి కిషోర్, ఎస్సీ సెల్ జనరల్‌సెక్రెటరీ చిలుక నరేష్ , ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల సుజాత ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు, ఎన్ఎస్‌యుఐ రాకేష్ , ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీను, కుమార్, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### మోడీ నాయకత్వంలో ఆదర్శవంతమైన రాజధానిగా ఢిల్లీ : డాక్టర్ ఎన్. వంశి రెడ్డి




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టలేరని ఢిల్లీ ప్రజలు బుద్ధి చెప్పారని వివేకానంద నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి అన్నారు. వివేకానంద నగర్ కాలనీలో వివేకానంద విగ్రహం వద్ద వంశి రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు కాషాయానికి జై కొట్టారని మోడీ నామస్మరణ చేశారన్నారు. కేజ్రివాల్ అవినీతి, అక్రమాలను పరాకాష్ట ఆయన పరాజయానికి నిదర్శనమన్నారు. అదేవిధంగా ఆరు గ్యారంటీలంటూ అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకూ వ్యతిరేకత పెరిగిపోయిందని ఆయన విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు జనరంజకమైన బడ్జెట్ ను నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, నర్సింగ్ రావు, గోపాల్ రావు, శ్రీహరి యాదవ్, లలిత రెడ్డి, తిమ్మయ్య, రవీందర్, రేణుక, మమత తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు. నరేందర్ గౌడ్**



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల్లో బీసీలకు 42% చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాల ని, తెలంగాణ బి సి సంక్షేమసంఘం. అధ్యక్షులు. మేకపోతుల నరేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42%చట్టబద్ధమైన రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా కల్పించాలని, కామారెడ్డి డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ మాటకు కట్టుబడి అమలుచెయ్యాలన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ బీసీల కోసం పార్లమెంట్ లో గళం ఎత్తుతుంటే, సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తుంటే, తెలంగాణ రాష్ట్రంలో జరిగే కులగణన దేశంలో నే ఆదర్శంగా ఉంటుందని రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధిష్టానం నమ్మకం పెట్టుకుంటే, వారి నమ్మకాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ కాంగ్రెస్ ఆశలపై నీళ్లు చల్లారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం లో జరిగిన కులగణన లో ఉద్దేశపూర్వకంగానే, 7% ఉన్న అగ్ర కులాల జనాభా 17% ఎక్కువగా చూపించారని , చట్ట వ్యతిరేకమైన రిజర్వేషన్లను క్రమబద్ధీకరణ కోసమే మోస పూరిత లెక్కలు చూపించార ని, మేకపోతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో జరిపిన సమగ్ర కుటుంబ సర్వే, ప్రకారం 57% బీసీలు ఉన్నారని శ్రీకృాఎష్ణ కమిటీ నివేదికల ఆధారంగా బీసీలు 56% గా తెలంగాణ రాష్ట్రం లో ఉన్నార ని చెప్పిందని గుర్తు చేశారు. బీహార్, కర్ణాటక ల్లో అనేక సర్వేలు బీసీలను 60%పైగా తేల్చాయని. తెలంగాణా రాష్ట్రంలో రేవంత్ సర్కార్ మాత్రం బీసీలను 46%గా చూపించే ప్రయత్నం చేసిందని, కుట్ర జరుగుతోందని బీసీ ప్రజలు ఏకదాటి పైకివచ్చి రాష్ట్ర ప్రభుత్వం పై పోరాడారని, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిస్తే బాగుంటుంది,అని హెచ్చరించారు కార్యక్రమంలో ఓయూ జాక్ ఛైర్మెన్ పాలడుగు శ్రీనివాస్, నగిరి ప్రవీణ్ కుమార్, వంగర సిద్దార్థ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, పేదల రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గణపతి బిక్కు మాత్రే మహరాజ్, రాష్ట్ర బీసీ మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సరిత ముదిరాజ్, అంబాదాస్ ముదిరాజ్, సంఘం రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, దూదేకుల సోఫీ, నవాజ్, పి.సాయిలు, పండరి తదితరులు పాల్గొన్నారు. జరిగింది,

# ప్రజా ప్రయోజనాల కోసం ఓపెన్ జిమ్‌లు

**- కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం చంపపేట్ డివిజన్ పరిధిలో మహంకాళి అమ్మ తోట నందు ప్రజలకు ఆహ్లాదంతో పాటు ఫిట్నెస్ అందించేందుకు ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసినట్లు వంగా మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం మహంకాళి అమ్మ తోట 9 లక్షల 50 వేల అంచనా వ్యయంతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ లను చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం, బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు యోగిరాజ్, గాజుల శేఖర్, రాంపురం శ్రీనివాస్, అంజి, బస్తివాసులు వినీష్, వెంకటేష్, అమన్ సింగ్, శ్రీశైలం, దశరథ్, చంద్రశేఖర్, జగన్ సింగ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కట్ట మైసమ్మ అమ్మవారి జాతర మహోత్సవం



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని కట్ట మైసమ్మ అమ్మవారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కట్ట మైసమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, పీఏసీఎస్ డైరెక్టర్ అర్కల జీతయ్య, స్థానిక నాయకులు, నాయకులు వరాల రాజు, రాఘవ రెడ్డి, గాలి అనిల్, సురేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో గౌరీ శంకర్ ప్రతిభ

**ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి**

**మాస్టర్ మురళీధర్ ముదిరాజ్**






అమీర్ పేట,మేజర్ న్యూస్:జర్నలిస్ట్ గోనెల కుమారస్వామి ముదిరాజ్ కుమారుడు గోనెల గౌరీ శంకర్ ముదిరాజ్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. అమీర్ పేటలోని గురుగోబింద్ సింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఆదివారం జరిగిన పోటీల్లో పర్పుల్ బెల్ట్ గెలుచుకున్న ఈ చిచ్చర పిడుగు గతంలో కూడా అనేక విజయాలను సాధించాడు. చిన్ననాటి నుంచి ఆత్మ రక్షణ విద్య పట్ల ఆసక్తి ఉన్న గౌరీ శంకర్ పెరుగుతున్న కొద్ది కరాటే పై పట్టు సాధిస్తూ ఉన్నాడని తల్లిదండ్రులు చెబుతున్నారు. మాస్టర్ ముత్యాల మురళీధర్ ముదిరాజ్ శిక్షణలో రాటు దేలుతున్నాడు అని గోనెల కుమారస్వామి ముదిరాజ్ చెప్పారు. ప్రస్తుతం ఏడో తరగతి చదువుతున్నాడని పేర్కొన్నారు. ఈ అపూర్వ సందర్భాన్ని పురస్కరించుకొని మురళీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని అన్నారు. తద్వారా తమను తాము రక్షించుకోవడంతో పాటు ఇతరులకు రక్షణ కల్పించే మానసిక ధైర్యం ఏర్పడుతుందన్నారు. అది స్వీయ భద్రతతో పాటు సమాజానికి కూడా మేలు చేస్తుందని పేర్కొన్నారు. బాల బాలికలు విద్యార్థి దశ నుంచే కరాటే,కుంగ్ ఫు,జూడో వంటివి నేర్చుకోవడం వల్ల వారిలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్,దేహ ధారుడ్యం, మానసిక పరిపక్వత పెరుగుతాయని వివరించారు. పాఠశాలల్లో కూడా అందుకోసం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు. తన శిష్యుడు గౌరీ శంకర్ ముదిరాజ్ పర్పుల్ బెల్ట్ గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాస్టర్స్ బాబు రాజ్, మోహన్ లతో కలిసి బెల్ట్ ను గౌరీ శంకర్ కు ప్రదానం చేశారు. ఈ పోటీల్లో లాశ్వవి పర్పుల్,స్నేహ,అర్జున్ గ్రీన్ బెల్ట్, శశాంక్ కర్ష్మి బ్రౌన్ బెల్ట్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గద్దె విజయ్‌నేత ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**పెద్ద ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్న కాలనీల వాసులు**

**విజయ్‌నేత సామాజిక సేవలను కొనియాడిన వక్తలు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక కార్యకర్త, తెలుగుదేశం పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అడ్ హాక్ కమిటి సభ్యుడు, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఎన్జీఓస్‌కాలనీలోని స్వామి వివేకానంద పార్క్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. కాలనీల వాసులు, వాకర్స్ పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ముత్తూట్ జార్జ్ ఫౌండేషన్ సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో కిడ్ని వ్యాధులు, గెండు సంబంధిత వ్యాధులు, లివర్ వ్యాధులు, షుగర్, బిపి పరీక్షలు చేసి అవసరమైన వారికి తగిన సలహాలు, సూచనలు చేశారు. గత 18 సంవత్సరాలుగా గద్దె విజయ్‌నేత అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు అందరికి స్పూర్తిగా నిలుస్తున్నారని, ముఖ్యంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని కాలనీలలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు పేదలకు ఆర్థిక సహాకారం, దుస్తుల పంపిణీ, విధ్యార్థులకు పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పంపిణీ, గత కరోనా సమయంలో కాలనీల వాసులకు నిత్యావసర సరుకుల అందజేత లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు, కాలనీల పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేశారు. సామాజిక సేవలో మానసిక సంతృప్తి ఉంటుందని అందుకోసం తన వంతు సహాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గద్దె విజయ్‌నేత తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు జై సంహాగౌడ్, బత్తుల రవీందర్‌రెడ్డి, నందికొండ రవీందర్‌రెడ్డి, శివ, సాగర్, అరుణ్, వెంకటేష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, సుధాకర్, నాగేశ్వర్‌రావు, చంద్రశేఖర్, ముత్యాల రెడ్డి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'బ్నిం'కు బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి చిత్రలేఖన పురస్కారం ప్రదానం..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి చిత్రలేఖన పురస్కార ప్రదానం వేడుక రవీంద్రభారతిలో జరిగింది. పురస్కారాన్ని కళారత్న 'బ్నిం'కు ప్రదానం చేసారు.కార్టూనిస్టుగా, క్యారికేచరిస్టుగా ,చిత్రకారునిగా బ్నిం పేరు తెచ్చుకున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. నృత్యరూపక కవి, రచయితగా కీర్తిపొందారు బ్నిం.తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హను మంతరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మద్దాళి రఘురాం, చిత్రకారుడు శంకు, కూచిపూడి నాట్యాచార్యులు పసుమర్తి శేషుబాబు అతిథులుగా పాల్గొన్నారు. బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి కళాపీఠం అధ్యక్షులు రేవతి రామకృష్ణ వేడుకను నిర్వహించారు. ప్రఫుల్లా సుందర్ సభకు వ్యాఖ్యానం అందిం చారు. మల్లాది గోపాలకృష్ణ, బీఎల్ పరమేశ్వర్,బి.వెంకటస్వామిలను ఈ సందర్భంగా ఆత్మీయంగా సత్కరించారు. వైష్ణవి చేసిన భరతనాట్యం, చిత్రలేఖకులు స్కిట్ అలరించింది.

# ఢిల్లీలో బిజెపి హయంలో పేద ప్రజలకు న్యాయం

**• మద్యం స్కాంలో ఉన్నవారిని ఢిల్లీ ప్రజలు తిరస్కరించారు**

**• బిజెపిని గెలిపించినందుకు కృతజ్ఞతలు • రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి**



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: దేశ రాజధాని ఢిల్లీలో పేద ప్రజలకు బిజెపి ఆధ్వర్యంలో న్యాయం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి అన్నారు. మద్యం స్కాం ద్వారా ప్రజల సంపాదనను దోచుకుని, ఢిల్లీని తాగుబోతుల అడ్డాగా మార్చారు. తీరా, ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం జైలుకి వెళ్ళే పరిస్థితి వచ్చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయి. అందుకే తెలంగాణలోనూ కాషాయ జెండాను, భారతీయ జనతా పార్టీని గెలిపించేలా ఢిల్లీ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్తాం. తెలంగాణలో బీజేపీ గెలువు కోసం కృషి చేస్తాం అని అన్నారు. లిక్కర్ స్కాం మూలంగానే ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఘోర పరాజయం పాలయ్యారని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఢిల్లీలో గల్లీ గల్లీకి మద్యం షాపులు తెరిచి, లిక్కర్ స్కాంలో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారు. అనుకున్నట్లుగానే ఢిల్లీలో పేదప్రజల మురికికూపాలు పోవాలన్నా, పేదలకు ఇండ్లు రావాలన్నా, వారి జీవితం మెరుగుపడాలన్నా, నరేంద్ర మోదీ ప్రభుత్వం అండ ఉంటేనే సాధ్యమని నమ్మి, ఢిల్లీ ప్రజలు బీజేపీని గెలిపించి స్పష్టమైన తీర్పునిచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలోని పేదవారి గల్లీలలో, బస్తీల్లో దుర్వాసన, దుర్గంధభరిత వాతావరణంతో భరించలేని పరిస్థితి నెలకొంది. కేజ్రీవాల్ పాలనలో ఢిల్లీ పేదల బతుకులు దుర్భరంగా మారాయి. ప్రతిపక్ష పార్టీలు కేవలం బీజేపీపై ద్వేషంతో, మోదీ పై అక్కసుతో మాత్రమే పార్లమెంటులో ఐక్యంగా ఉంటున్నాయి. కానీ, ప్రజల సంక్షేమం కోసం స్పందించలేదు. అనుకున్నట్లుగానే ఢిల్లీలో పేదప్రజల మురికికూపాలు పోవాలన్నా, పేదలకు ఇండ్లు రావాలన్నా, వారి బతుకులు బాగుపడాలన్నా నరేంద్ర మోదీ ప్రభుత్వం అండ ఉంటేనే సాధ్యమని నమ్మి ఢిల్లీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించి బ్రహ్మాండమైన తీర్పునిచ్చారు. ప్రతిపక్ష పార్టీలు బిజెపి పై ద్వేషంతో, మోదీపై అక్కసుతో మాత్రమే పార్లమెంటులో ఐక్యంగా పనిచేస్తున్నాయి తప్ప.. ఎక్కడ కూడా ప్రజల సంక్షేమం కోసం మాట్లాడిన సందర్భాలు లేవన్నారు. అస్తమానం పార్లమెంట్ ప్రొసీడింగ్స్ ను డిస్ట్రబ్ చేయడం, దేశ ప్రతిష్టను, ప్రజాస్వామ్య గౌరవాన్ని కించపర్చడమే తప్ప ప్రతిపక్ష పార్టీలు ప్రజల పక్షాన నిలిచి, ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేయలేదు. గత పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోదీ కి 400 సీట్లలో సంపూర్ణ మెజారిటీ ఇచ్చివుంటే, దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని ప్రజల్లో ఇదే చర్చ జరుగుతోందన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో 27 సంవత్సరాల తర్వాత భారతీయ జనతా పార్టీని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## అమ్మవారి చల్లని చూపుతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : అమ్మవారి చల్లని చూపుతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆకాంక్షించారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని కట్ట మైసమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ, శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కట్ట మైసమ్మ అమ్మవారి జాతరలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు వరాల వినోద్, జిన్నారం వెంకటేష్ గౌడ్, పోలీస్ గోవింద్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్‌లో అవినీతి చరిత్ర ఎవరిదో ప్రజలందరికి తెలుసు

**• మధు యాష్కి పై ఆరోపణలు చేయించడం తగదు • కాంగ్రెస్ పార్టీ వనస్థలిపురం అధ్యక్షుడు కుట్ల నర్సింహ్మా యాదవ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి మణికొండ వరకు స్థానిక ఎమ్మెల్యే అవినీతి ఉందని, అవినీతి డబ్బుతో పెద్ద విల్లాల్లో విలాసజీవితాన్ని అనుభవిసున్నారని, పోలీస్ అధికారుల పోస్టింగ్‌లలో డబ్బులు వసూలు చేసిన చరిత్ర సుధీర్‌రెడ్డిది అని వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్, హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్లు నేలాపాటి రామారావు, పాశం అశోక్‌గౌడ్, ఎల్బీనగర్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు స్వర్ణమాధవిలు విమర్శించారు. అవినీతి మరకను నీతి నిజాయితీ నాయకుడు అయిన మధు యాష్కి గౌడ్ పై తోసేయాలని చూస్తున్నాడ ని వారు అన్నారు. ఆదివారం వనస్థలిపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్టాడుతూ కేసీఆర్ దగ్గర డబ్బులకు అమ్ముడు పోయి ఓట్లు వేసిన ప్రజలను, కార్యకర్తలకు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ ను వీడి టీఆర్ఎస్‌లోకి వెళ్లాడని పేర్కొన్నారు. అలాంటి సుధీర్‌రె డ్డి మధు యాష్కి మీద బిఆర్ఎస్ నాయకులతో ఆరోపణలు చేయించడం హేయమైనచర్య అన్నారు. మూసీ సుందరీకరణ పేరిట కోట్ల రూపాయలు దోచుకున్నాడన్నారు. ఎల్బీనగర్‌లో ఏ చెరువు స్థలమైనా, ప్రభుత్వ భూమైనా, కబ్జాకు గురైందంటే అందులో సుధీర్‌రెడ్డి ఆయన అనచరుల పాత్ర ఉంటుందని ఆరోపించారు. వనస్థలిపురంలోని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను అనుచరులకు కెటాయించడం, నందనవనంలోని వాంబే గృహాలో సుధీర్‌రెడ్డి తన అనుచరులతో కబ్జా చేయించారని ఇది వాస్తవమని వారు పేర్కొన్నారు. ఇలాంటి అవినీతి మరక ఉన్న నాయకులు మచ్చలేని వ్యక్తిత్వం కల్గిన మధు యాష్కిని విమర్శించే అర్హత లేనది, ఓడినా, గెలిచినా ప్రజలతోనే ప్రజల కోసమే మధు యాషి పని చేస్తున్నారని వారు వివరించారు. ప్రజల్లో ఉంటున్న మధు యాష్కి పై కడుపు మంటతో లేని పోని ఆరోపణలు చేయడం మానుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షులు వెంకటేష్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు శ్రీను, బాలక్రిష్ణ తదితరులుల పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి ఆర్ కృష్ణయ్య ఆశీర్వాదం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్:రాష్ట్రంలోని గురుకుల విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులను గొప్ప క్రీడాకారులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వ్యాయామ విద్యా ఉపాధ్యాయులపై ఉందని పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. తెలంగాణ సంక్షేమ గురుకుల స్కూల్స్ వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన పీఈటీల కృతజ్ఞత సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని గురుకుల విద్యార్థులు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో రాణించే విధంగా పీఈటీల కృషి చేయాలన్నారు. విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం పడే విధంగా పీ. ఈ. టీ.లు అంకిత భావంతో పనిచేయాలని ఆయన చెప్పారు. ప్రతి హై స్కూల్లో వ్యాయామ విద్యా ఉపాధ్యాయుల పోస్టులు ఉండాలని ,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న1600 వ్యాయామ విద్యా ఉపాధ్యాయుల పోస్టులు వెంటనే భర్తీ చేయాలని అయన డిమాండ్ చేశారు. గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నిరుద్యోగుల తరవున అధికార పార్టీలో ఉండి పోరాటం చేస్తున్న నాయకుడు అన్నారు. ఇటువంటి వ్యక్తి చట్టసభల్లో ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆర్. కృష్ణయ్య చెప్పారు. ఈ సందర్భంగా గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం వరంగల్, నల్గొండ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీగా తనను భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన అభ్యర్థించారు. ఈ సభకు రాష్ట్ర నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మాదగోని సైదులు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ బి. లక్ష్మయ్య. ప్రధాన కార్యదర్శి ఎం. పర్వతాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయోత్సవ సంబురాలలో పాల్గొన్నా కార్పొరేటర్లు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ అఖండ విజయం సాధించడం పట్ల నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్స వ సంబరాలలో మౌలాలి డివిజన్ కార్పొరేట ర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాని కి హజరైన మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథో డ్, కార్పొరేటర్ లకు స్వీట్స్ తినిపించారు. పరస్పరం మిఠాయిలు తినిపించుకొని, బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబురా లను అంగరంగవైభవంగా జరుపుకున్నారు.

మౌలాలి గోపాల్ నగర్‌లో...

## విద్యుత్ స్తంభాన్ని...ఢీకొట్టిన కారు

**- పాక్షికంగా కారు ధ్వంసం... - స్వల్ప గాయాలతో బయటపడిన యజమాని**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నిద్రలోకి జారుకున్న ఓ కారు యజమాని, వేగం అదుపు తప్పడంతో, రోడ్డు మధ్యలోని విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో కారు యజమాని స్వల్ప గాయాలతో బయటపడగా, అతని కారు ముందు భాగం ధ్వంసమైంది. మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనా పూర్వప రాలిలా ఉన్నాయి. నేరేడ్ మెట్ కాకతీయ నగర్ కు చెందిన ప్రతాప్ సింగ్ పంతులు శుక్రవారం రాత్రి తన పని నిమిత్తం నగరానికి వెళ్ళాడు. తన పని ముగించుకుని రాత్రి సుమారు 1 గంటకు తిరిగి తన కారులో ఇంటికి బయలుదేరాడు. నిద్రమత్తులోనే కారు నడుపుతున్న ఆయన మౌలాలి జెడ్ టిసి చౌరస్తా సమీపంలోని గోపాల్ నగర్ చౌరస్తా వద్ద రోడ్ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఢీకొట్టాడు. ఈ ఘటన లో కారు యజమాని స్వల్ప గాయాలతో బయటపడగా, అతని కారు ముందు భాగం ధ్వంసమైంది. ఈ ప్రమాదాన్ని గమనించిన స్థానిక ముస్లీంలు షకీల్ తన స్నేహితులతో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని, గాయాలపాలైన బాధితుడిని ఆనంద్ బాగ్ లోని ఏడీఆర్ ఆసుపత్రిలో చేర్పించారు. వెంటనే మల్కాజిగిరి పోలీసు లకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి పెట్రోలింగ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే రోడ్ మధ్యలో నిలిచి పోయిన కారు ను అక్కడి నుంచి తీసి వేయించి, ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. అర్ధరాత్రి పూటైనా సకాలంలో స్పందించి గాయాలపాలైన తనను, ఆసుపత్రిలో చేర్పించి, తిరిగి తన ఇంటికి క్షేమంగా చేర్చినందుకు బాధితుడు ప్రతాప్ సింగ్, షకిల్ కు, స్థానిక ముస్లింలకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసులు, స్థానికులు, షకిల్ ను అభినందించారు.

## సత్కారం



సంగీత దర్శకుడు కే.రామాచారిని సత్కరించిన సీహెచ్ విద్యాసాగర్ రావు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## ● ఆరోగ్యాలను సంరక్షించుకోవాలి ● బిఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃలయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ వనస్థలి క్రాంతి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇబ్రాహింపట్నం వారి ఆధ్వర్యంలో శ్రీ రంగారెడ్డి హెల్త్ కేర్ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఎప్పటికపుడు కాలనీల వాసులు తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లయన్ పాండురంగారెడ్డి, లయన్ గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, లయన్ అఖిల యాదగిరిరావు, లయన్ డాక్టర్ మర్మరాజు, లయన్ సాధు శ్యాంప్రసాద్, లయన్ లక్ష్మిమూర్తి, లయన్ ఎం వాసుదేవరావు, లయన్ సాధు కృష్ణకిషోర్, లయన్ బాలరాజ్, లయన్ భీమ్‌రావు, సాధ్యారాణి, డాక్టర్ తేజస్వినిరెడ్డి, డాక్టర్ రోస్వినిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

## అధికారులకు కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ ఆదేశం



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ అల్లాపూర్‌లో ఆదివారం కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్, మేడ్చల్‌జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, జిహెచ్‌ఎంసి అధికారులతో కలిసి బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీల్లో రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో ప్రజలు తీవ్ర ఇబ్బందిగా ఉందని తెలిపారు. న్యూ అల్లాపూర్‌లో జెకె పాయింట్ నుండి ఖుభా మజీద్ చౌవరస్తా వరకు డ్రైనేజీ వ్యవస్థ ఎక్కువగా ఉందని, అలాగే పలు చోట్ల సిసి రోడ్డును ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ అధికారులు ఎఇ రంజిత్, జలమండలి అధికారులు మేనేజర్ అన్వేత్, బీఆర్‌ఎస్ నాయకులు నసీర్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా పండగలు జరుపుకోవాలి

## నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో ఉరుసులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

పూడూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః మహబూబ్ సువాని ఖాజా బంధనవజ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్న ఆదివారం మండల పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉర్సు దర్గా ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిపై ఉండాలని అన్నారు గ్రామీణ ప్రాంత ప్రజలు ఆనాటి నుండి నేటి వరకు కలిసిమెలిసి ఉంటూ జీవనం సాగిస్తారని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రజలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిహెచ్ పెంటమ్మ, మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, కృషి రత్న అవార్డు గ్రహీత సిహెచ్ నరసింహ, మాజీ ఏఎంసీ చైర్మన్ హజారుద్దీన్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు అన్వర్ అలీ, బిఆర్‌ఎస్



పార్టీ ఉపాధ్యక్షులు రైస్ అహ్మద్ ఖాన్, యూత్ నాయకులు హరికృష్ణ రెడ్డి, శంషొద్దీన్, ఖదర్, కురుమ శ్రీనివాస్, బాలు గ్రామ పెద్దలు అయూబ్, జాని ముస్తఫా, అమీర్ అలీ, శ్రీనివాసరెడ్డి, భూపతిరెడ్డి వివిధ గ్రామాల ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెంగోల్‌లో శివపార్వతుల కల్యాణం

## భారీగా తరలివచ్చిన భక్తులు

తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః తాండూరు మండలం చెంగోల్ గ్రామంఓ లో ఘనంగామల్లికార్జునస్వామి దేవాలయ23వ వార్షికోత్సవం సందర్భంగా శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణంలో పార్వతిదేవి తరపున వడ్ల జ్యోతి, -విష్ణుమూర్తి దంపతులు, శంకరుడి తరపున ఎర్రమల్లి రాజేశ్వరి, సురేష్ దంపతులు కూర్చుని కల్యాణం నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్యన కల్యాణం జరిపారు. ఉదయం 5.30 గంటలకు సుప్రభాతం, రుద్రాభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు శివపార్వతుల కల్యాణం, 2గంటలకు మహా ప్రసాదం, 3 గంటలకు బోనాలు, పల్లకిసేవా, భజన కార్యక్రమం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మేఘమాల, వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి , కోశాధికారి బావనోళ్ల హన్మయ్య, ప్రధాన కార్యదర్శి గౌడి వెంకటేశం, కార్యదర్శి ఎం.శ్రీనివాస్, దేవాలయ కమిటీ సభ్యులు పులేందర్, బి.కృష్ణయ్య, బి.నర్సింహులు, ఇంద్రసేనారెడ్డి, గౌడి నర్సిం హులు, సందీప్ తదితరుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేళల్లో ఎమ్మెల్యే మనోహర్రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రవిగౌడ్, వడ్డె శ్రీనివాస్, ఉత్తంచంద్, జెర్నె నాగప్ప, రాములు -యాదవ్, గ్రామ పెద్దలు యువకులు తదితరులున్నారు.

# సూర్యోదయ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షుడిగా భానోత్ చంద్రభాను నాయక్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 09)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సూర్యోదయ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం కాలనీ వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్షుడిగా భానోత్ చంద్రభాను నాయక్. ప్రధాన కార్యదర్శిగా ధరావత్ మంజునాయక్. ఉపాధ్యక్షుడిగా కె. చంద్రమౌళి, కోశాధికారిగా భూక్య వేణుగోపాల్. ఆర్గనైజింగ్ సెక్రటరీ కాట్రా రమణారెడ్డి, సభ్యులుగా ధరవత్ సతీష్, వి. రాంచందర్. కె. నర్సిరెడ్డి, మల్లేష్ చారి. భానోత్ నవీన్ నాయక్లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు భానోత్ చంద్రభాను మాట్లాడుతూ... కాలనీ అభివృద్ధికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారి అభివృద్ధి, కాలనీలోని సీసీ రోడ్లు. అంతర్గత డ్రైనైజీ పనులను పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తానన్నారు. కాలనీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుకుట్నాయక్. శైలకర్ రెడ్డి, ఎల్లయ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'కొమాండూరి రామాచారి' కి 'వంశీ-కేవీ రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు 2025' ప్రదానం

### కళాకారులపాలిటి కల్పతరువు కేవీ రమణాచారి!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః రవీంద్రభారతిలో రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీరమణాచారి 73వ పుట్టినరోజు వేడుకను వంశీ ఆర్ట్ థియేటర్స్ ,వంశీ కల్చరల్ ఎడ్యుకేషన్ ట్రస్టు అధినేత డా.వంశీరామరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'వంశీ-కేవీ రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు 2025"ను లిటిల్ మ్యూజీషియన్స్ అకాడమీ వ్యవస్థాపకులు సంగీత దర్శకుడు ' కొమాండూరి రామాచారి'కి ఈ పురస్కారాన్ని ప్రదానం చేసారు. మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆచార్య ఎన్.గోపి(సభాధ్యక్షత),బొల్లినేని కృష్ణయ్య, రేలంగి నరసింహారావు,దైవజ్ఞశర్మ అతిథులుగా పాల్గొన్నారు. సాయి అర్చన జ్యోస్యుల (కెనడా) చే సంప్రదాయ నృత్యం నిర్వహించారు. డా.తెన్నేటి సుధాదేవి, శైలజాసుంకరవల్లి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. వ్యాఖ్యాతగా సుధామయి వ్యవహరించారు. 1972లో వంశీసంస్థ ప్రారంభమైందని వంశీ పేర్కొన్నారు. ఈ సంస్థ ద్వారా ప్రముఖులకు అవార్డులు సత్కారాలు చేయడం జరగిందన్నారు. వేగ్నేశ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కళాకారుల పాలిటి కల్పతరువు డా.కేవీ రమణాచారి అని డా.తెన్నేటి సుధాదేవి పేర్కొన్నారు.

# కబీర్‌నగర్ నగర్ అధ్యక్షునిగా జోషఫ్




అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ కబీర్‌నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. మొత్తం 351 ఓటర్లు ఉండగా, 347 ఓట్లు పోలయ్యాయి. 4ఓట్లు రిజెక్టెడ్ ఓట్లుగా తెలిపారు. ఈ ఎన్నికల్లో జోషఫ్‌కు 250 ఓట్లు పోలవ్వగా, ప్రత్యర్థి కె.లక్ష్మినారాయణకు 75 ఓట్లు, ఎన్.నీరజ్ కుమార్‌కు 22 ఓట్ల పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో జోషఫ్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారి సురేందర్ గౌడ్ తెలిపారు.

# సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రేమ్‌కు ఘన సత్కారం



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గా ఎన్నికైన ప్రేమ్ కు పలువురు అభినందనలు తెలిపారు. ఆదివారం ముదిరాజ్ యువసేన నాయకులు పెబ్బేటి కృఎష్ణ ప్రేమ్ కు పూల బొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.